


## సుబ్బారావు శోభనం

సుబ్బారావుకు పెళ్ళి అయింది నీరజతో. 'మాంగళ్యం తంతునామే' అంటూ మంత్రాల మధ్య – అగ్నిహోత్రం చుట్టూ ప్రదక్షిణలతో కొంగుముడితో పెళ్ళి జరిగిపోయింది.

వచ్చిన చిక్కల్లా అప్పుడే వచ్చింది.

ఆ రాత్రి శోభనం అన్నారు. సుబ్బారావు పసివాడేం కాదు – ముప్పయి దాటింది వయసు. కాని శరీరాన్ని – మనసును పవిత్రంగా పెట్టుకున్నాడు కాబోయే శ్రీమతి కోసం. ఆ త్రిల్లు తొలిరేయి యిద్దరూ అనుభవించాలని అతనికోరిక. తెల్లవారు ఝామున పెళ్ళి అయిపోయింది. వచ్చిన బంధుమిత్రులు జారుకున్నారు.

శోభనం కోసం ఎదురు చూస్తున్నాడు సుబ్బారావు.

నీరజ చుట్టాలు – తల్లిదండ్రులు వున్నారు – అంతా కొత్తగా ఉంది...

రాత్రి భోజనాలు అయ్యాయి.... అమ్మయ్య ఒక పని అయిపోయిందను కున్నాడు. ఆత్రంగా నీరజకోసం ఎదురు చూడసాగాడు హాలులో – కబురు అందితే వాళ్ళు ఎక్కడ ఏర్పాటు చేస్తారో అక్కడికి పోయి నీరజతో దాంపత్యంలోకి అడుగుపెట్టాలి.

రాత్రి పది అయిపోయింది. ఆడ పెళ్ళివారినుంచి ఇంకా కబురు రాలేదు. ఎంతసేపని టీవీ చూడగలడు. నీరజ రెండు గంటల నుండి తప్పించుకుని తిరుగుతున్నది... ' ఆ , ఊ ' అంటుంది కాని మనస్ఫూర్తిగా మాట్లాడ్డం లేదు –

సుబ్బారావు గట్టిగా ఆవులించాడు.

" నిద్రొస్తున్నది." స్వగతంగా అన్నాడు అందరూ వినేట్లు.

" ఏం బాబు ! నిద్రొస్తున్నదా – మేడపైన పక్కలు వేశాం – పోయి పడుకో–" అత్తగారు సెలవిచ్చారు.

" అది కాదండి ...." నసిగాడు సుబ్బారావు.

" ఏం కావాలి అల్లుడూ !" మామగారు ఆరా తీశారు.

" నీరజ - నీరజ - కనపడ్డం లేదు - తను రాదా? " ధైర్యం చేసి అడిగాడు.

" తను వేరే గదిలో ఉంది - రేపు కనిపిస్తుంది." చెప్పింది అత్తగారు.

సుబ్బారావు నెత్తిన బండపడింది. తనవాళ్ళ కోసం చూశాడు-అక్కడ అతని తల్లిదండ్రులు లేరు - ఎక్కడికో దేవాలయాలకు పోయారు - జీపు తీసుకుని

" అది - అది - అది ... " మళ్ళీ నసిగాడు.

" అది... అది ... అంటే ... ఏది? " అత్తగారుకు అర్థం కాలేదు.

" అది లేదా - ?"

" పెళ్ళాన్ని గౌరవించడం నేర్చుకోండి మరిదిగారు ! " నీరజ అక్క శారద 'గయ్' మని లేచింది - ఆమె పెద్ద ఉద్యోగస్తురాలు కూడా " అప్పుడే పెళ్ళయి ఒక్క రోజుకూడా కాలేదు-అది - యిది అంటున్నారు. ఇంక పాత పడితే ఏమని పిలుస్తారో!".

" అబ్బే ! అది అంటే అది కాదు - అది - అది -" కంగారు పడ్డాడు.

" అది అది అనబోతే ఏది ఏదో చెప్పచ్చుగా? " శారద విసుగ్గా అంది.

" అది చెప్పాలంటే నాకు ఇదిగా ఉంటుంది - " సిగ్గుపడ్డాడు.

" ఓహో ! శోభనమా బాబు -" సాగదీసింది అత్తగారు " అది కుదరదు యివ్వాళ - దానికి ఒంట్లో బాగోలేదు. " చెప్పింది సాదా సీదాగా.

సుబ్బారావుకు గొంతులో వెలక్కాయ అడ్డుపడింది - మొహం పాలిపోయింది. పదిహేనేళ్ళుగా ఎదురు చూసిన క్షణం అందినట్లే అంది మాయమవుతున్నది.

" ఇందాక బాగానే ఉందే !" ఆశ్చర్యంగా అన్నాడు కాసేపటికి తేరుకుని.

" ఈ పురుష అహంకారమే నాకు నచ్చదు - " శారద అంది.

" ఊరుకోవే - నీకెందుకు - వాళ్ళిద్దరు - మొగుడు పెళ్ళాలు - అతనికి దానిపైన సర్వహక్కులు ఉన్నాయి. " అత్తగారు సర్ది చెప్పింది శారదకు.

" ఏమైంది నీరజకు?" కొంచెం కంగారు నటిస్తూ అడిగాడు.

" అలా అడిగితే ఏం చెప్పాలి నాయనా - ఏమి కాలేదు." అత్తగార్కి పాలు పోలేదు ఎలా చెప్పాలో.

" మరింకేం - నాకెందుకు కన్పించడం లేదు ?" అసహనంగా అడిగాడు.

" అయ్యో మరిది గారు. ఆడవాళ్ళు-కొన్ని చెప్పగూడనివి ఉంటాయి - అర్థం చేసుకోవాలి... ఆమెకు రెస్టు కావాలి !" శారద చెప్పింది.

" అదేదో నాదగ్గర ఉంటే బాగుంటుందిగా - ఇద్దరం కల్సి మాట్లాడుకుంటూ రెస్టు తీసుకుంటాం - " అమాయకంగా అడిగాడు.

పక్కున నవ్వింది శారద. అత్తగారు కష్టపడింది నవ్వు దాచుకోవడానికి. మామగారు ఇబ్బంది పడి బయటకు నడిచాడు.

" నువ్వన్నా చెప్పవే !" అంటూ అత్తగారు వెళ్ళిపోయింది.

శారద - సుబ్బారావు మిగిలిపోయారు - శారద అందగత్తె - కాని నీరజతో పోలిస్తే ఆమె అందం చెప్పదగింది కాదు. ఆమెకు - ఈమెకు ఐదేళ్ళు తేడా ఉంది వయసులో. నీరజ లతలా ఉంటే శారద మానులా ఉంది.

" ఏవండీ సుబ్బారావు గారు - మీ హాబీలేంటండి - " శారద అడిగింది.

" అవన్నీ ఇప్పుడు అంత అవసరమా ?" సుబ్బారావు అడిగాడు.

" సినిమాకు పోతారా - "

" నీరజ వస్తుందా - "

" అబ్బా ! ఆమెకు రెస్టు కావాలి - కావాలంటే నేను వస్తాలేండి - " శారద.

' చచ్చాన్రా బాబోయ్ ! 'అనుకుని " అబ్బే వద్దులేండి సినిమా అంటే నాకు పరమ బోర్ !" సుబ్బారావు తిరస్కరించాడు సున్నితంగా అటు యిటూ చూస్తూ.

" ఏంటి లోపలికి తొంగి చూస్తున్నారు?" చిలిపిగా అడిగింది.

" నీరజగాని, ఎక్కడన్నా గాని, కనిపిస్తుందేమోనని, నాకు గాని - " నాన్చాడు.

" ఏంటా తొందర !" ముసి ముసి నవ్వులు నవ్వింది తన పెళ్ళి రోజులు గుర్తు చేసుకుంటూ శారద.

" ప్లీజ్ ! కాస్త నీరజను పిలుద్దురూ - ఏం చేస్తుందో ఏమో !"

" అది కొంచెం బిజీగా ఉంది.... ఇవ్వాల్టికి రాలేదు అనుకుంటా - "

" ఆదిలోనే హంసపాదా? " స్వగతంగా అనుకున్నా అని అనుకున్నాడు, కాని అది ప్రకాశంగా వినపడింది శారదకు.

" అప్పుడే అంత తొందర పడితే ఎలా - ముందుంది ముసళ్ళ పండుగ - ఇంకా ఎన్నో రాత్రులు ఎదురు చూడాల్సి వస్తుంది." నవ్వుతూ అంది శారద.

" ఇవ్వాళ మాకు అది లేదా?" నిరాశగా అడిగాడు.

" అది - అంటే - ఓ అదే గదా - అది గురించి మీరు ఇంత ఇదిగా అడుగుతున్నారంటే మీకు ఎంత ఇదిగా ఉందో చెప్పాలంటే నాకు అంత అదిగా ఉంది ప్చ్ ! బ్యాడ్ లక్ !" నిట్టూర్చింది శారద.

" మీకా - నాకా ? " కంగారు పడ్డాడు.

ఆమెకు అర్థం కాలేదు - " నాకెందుకు ? మీకే !" చెప్పింది.

" మళ్ళీ ఏం జరిగిందండి - ఇంతకీ నీరజ కన్పించి ఏడవదేం !" కోపంగా

అడిగాడు సుబ్బారావు లోపలికి తొంగిచూస్తూ.

" పురుషపెత్తనం నాకు నచ్చదు - కేసు పోస్టుపోనయింది."

" ఆ ! వాయిదా బడిందా - ఎప్పటికి !" తడారిపోతున్న గొంతుతో అడిగాడు.

" మూడు రోజులకు ."

" హతోస్మి ! ఎల్లుండి నేను డ్యూటీలో జాయినవ్వాలి ! " నెత్తినోరు బాదుకున్నాడు.

" ఈ డ్యూటీ ఉండగా - ఆ డ్యూటీలో ఎలా జాయినవుతారు మరిది గారు?" శారద ఆశ్చర్యంగా అడిగింది.

" మా ఆఫీసరు దెయ్యం నాకు లీవు యివ్వదుగాక యివ్వదు! పెద్దశాడిస్టు! - పెళ్ళికే ఒక రోజు శాంక్షన్ చేస్తానన్నాడు - కాళ్ళు పట్టుకుని బ్రతిమాలితే ఓ రెండు రోజులిచ్చాడు - ఓ ఆదివారం కల్సివచ్చింది. ఏం ఉపయోగం ! దూరాభారం - ప్రయాణంలోనే పది గంటలు పోతుంది. అయ్యో ! నాగతేంటి !" వాపోయాడు.

" తరువాత వీలు చూసుకుని రండి - " శారద సలహాయిచ్చింది.

" కుదరదు - కుదరదంటే కుదరదు- మూడు రోజుల వాయిదా ఏంటి ! ఒంట్లో బాగోలేకపోతే డాక్టరుకు చూపించండి - రేప్రొద్దున అయినా ఫర్వాలేదు - నే ఒప్పుకోను - " గట్టిగా అరిచాడు అసహనంగా సుబ్బారావు.

" కొత్త బిచ్చగాడు ప్రొద్దెరగడు అన్నట్లుంది మీ మాట. శోభనాలు ఎప్పుడూ రాత్రిపూట చెయ్యడమే సాంప్రదాయం - ఉదయం - మధ్యాహ్నం చెయ్యరు - ఆమె కాపురానికొచ్చింతర్వాత మీ యిష్టం " శారద మొండిగా చెప్పింది.

" ఆ కాపురమేదో, రేపే పంపియ్యండి - మాతో పాటు - అక్కడ చూసుకుంటా-"

" అరే ! పదహారు రోజులు పండుగ కాకుండా ఏపిచ్చాడు కాపురానికి పంపడు - మా యింట్లో - "

" అందుకే నాకు ఈ పెళ్ళిళ్ళంటే ఒళ్ళు మంట - ఏరిజిష్టరు మ్యారేజో చేసుకుంటే హాయిగా ఈ పాటికి ఒకటయ్యేవాళ్ళం - ఏ లాడ్జిలోనో !"


ఇంతలో నీరజ లోపలినుండి వచ్చింది అమాయకంగా .

" ఏదో ఘర్షణ పడుతున్నట్లున్నారు - " చిన్నగా అంది.

" మరిది గారు మంచి జోరుమీదున్నారు - బాగా తొందర పడుతున్నాడు - అది కావాలిట ! ఎంత చెప్పినా వినడం లేదు. " శారద చెప్పింది.

" నువ్వెళ్ళు అక్కా - నే చెబుతాలే !" పంపించేసింది.

" ఏంటే మీ ఉద్దేశ్యం - ఇవ్వాళ రాత్రి శోభనం అని ఒప్పుకున్నారు. తీరా ఇప్పుడు లేదు అంటుందేంటి - నేనేమన్నా వెర్రి వెంగళప్పలా కనిపిస్తున్నానా?" ఆవేశ


రాత్రి దొంగోడు మా చెల్లి గొలుసు ఎత్తుకెళ్ళాడు తెల్సా!
అదేం గొప్ప! మా తాత రిటైరైతే వచ్చిన ఐదు లక్షలు చిట్‌ఫండ్ కంపెనీలో డిపాజిట్ ఇస్తే.. వాడు ఐపి పెట్టాడు తెల్సా!!
ఏవిఎమ్.


'ఐ లవ్ యూ' అనేది నా సెల్‌ఫోన్ రింగ్ సార్! నిజం..
ఆఫీస్
ఏవిఎమ్.

పడ్డాడు సుబ్బారావు.

" ఏమండీ ! మీరు అలా కోప్పడితే ఎలాగండి." అతని చేతిని తన చేతిలో తీసుకుంది నీరజ. అంతే ! అయిసయిపోయాడు జావకారిపోయాడు.

" అస్సలు మీకా ఉద్దేశ్యం ఉందా లేదా? " లబలబలాడిపోయాడు.

" అయ్యో ! అందరితో ఏం పని అండి - నాకుంటే చాలుగా - కాని కుదరదండి " గారాలు పోయింది నీరజ.

" ఏమైందే నీ దుంపతెగ - " కోపం అణుచుకున్నాడు సుబ్బారావు.

" డేంజర్ --" సిగ్గుపడింది.

" ఏంటో అర్థమయ్యేట్లు చెప్పి ఏడు - పెళ్ళే పెద్ద డేంజరు లాగుంది నాకు!"

" నేను బయటున్నానండి - " గోముగా చెప్పింది.

" నీకేమన్నా పిచ్చా - ఇంట్లో ఉండి బయట వున్నానంటావు ?" విసుక్కున్నాడు.

" అబ్బా ! ఆ బయట కాదండి - ఇంకో బయట !" ఇంకా సిగ్గుపడింది.

" నీ సిగ్గు సిగతరగా - అసలే నాకు కంగారుగా ఉంది - బయటంటావు - లోపలంటావు - అసలు బయటేంటే బయట ?"

" మీ యింట్లో ఎవరూ ఎప్పుడూ బయటుండరా ?" ఆశ్చర్యంగా అడిగింది.

" ఇంట్లోంచి బజారులోకి పోయినప్పుడు బయట ఉంటారు." చెప్పాడు.

నీరజ పకపక నవ్వింది. పరవశించి పోయాడు సుబ్బారావు.

" నన్ను ఎలా ఏడిపిస్తున్నారే మీరంతా కల్సి - కాపురాని కొచ్చింతర్వాత మీ అందరికీ చూపిస్తా నాతడాఖా - ఇంతకు యింత ఏడిపిస్తా !" అన్నాడు ఏడ్పు గొంతుతో సుబ్బారావు.

నీరజకు నవ్వు ఆగడం లేదు.

" మరిది గార్ని డాబాపైన బయట పడుకోమను. నువ్వు కింద బయట పడుకో - " శారద లోపలికి వచ్చి చెప్పింది - ఆమె వాలకం చూస్తే బయట నుంచి అంతా వింటున్నట్లుంది.

" అయ్యో ! మళ్ళీ బయట-బయట ! మీ వాళ్ళు మంచిగా మాటవిని నాకు శోభనం ఏర్పాటు చెయ్యకపోతే - నిన్ను రేప్ చేసేస్తాను - అంతే !" కోపంగా అన్నాడు సుబ్బారావు.

ఆ మాటకు అక్క చెల్లెళ్ళకు నవ్వు వచ్చింది.

" మహానుభావా ! రేపులు గీపులు ఈ రేపు, మాపు, ఎల్లుండి మూడు రోజులు పనికి రావు ! " నీరజ కిసుక్కున చెప్పింది.

" ఎంత అదృష్టవంతురాలివే - మీ బావా వున్నాడు ఎందుకు దండగ !" శారద అప్పుడే అసూయపడింది మరిది గారి చొరవకు.

" నువ్వెప్పుడూ పురుష అహంకారం - పురుష అహంకారం అంటూంటే నీమీద ధైర్యంగా చెయ్యి ఎలా వేస్తాడు బావ !" నీరజ ఆరిందాలా చెప్పింది.

" ఏంటి మీలో మీరే మాట్లాడుకుంటున్నారు - ఇక్కడ నేనొక వెధవని ఉన్నానని మర్చిపోయారా?" గద్దించి అడిగాడు సుబ్బారావు తిక్కలేస్తున్నది అతనికి.

" సుబ్బారావుగారు - ముహూర్తాలు కుదరడం లేదు - మన పౌరోహితులు ఒప్పుకోవడం లేదు. " శారద చెప్పింది.

" వాడెవడు శుంఠ ! నా పెళ్ళాంను నేను అది చెయడానికి వాడి పర్మిషన్ కావాలా! నరికేస్తా !" కోపం వచ్చింది - మరి రాదా - పది హేను సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నాడు-

. " నేను పీరియడ్సులో వున్నాను! " నీరజ చెప్పింది ఇంక లాభం లేదని

" రాత్రి పూట బడి ఏంటి ? స్కూలు జాబుకు రిజైను చేయమని చెప్పానుగా!"

" అయ్యో ! అది కాదండి -- మెన్సస్ అయ్యాను " నీరజ చెప్పింది.

కంగుతిన్నాడు అర్థం చేసుకుని. అతనికి ట్యూబులైటు అన్న పేరు ఉంది.

" ఆ మాట ముందు చెప్పి చావచ్చుగా - నా ఖర్మ - అది కూడ ఇప్పుడే కావాలా? దరిద్రుడు తలగడ బోతే వడగళ్ళ వానొచ్చిందని - నాకు కాక కాక ఒక్క పెళ్ళి అయింది - ఒక్క పెళ్ళాం వచ్చింది. జరగక జరగక ఒక్క శోభనం జరుగుతుంటే అది కూడ 'హుష్ కాకి' అయిపోయింది." చింతించాడు సుబ్బారావు.

అతన్ని ఓదార్చి-నచ్చచెప్పి డాబామీద పడుకోబెట్టే సరికి నీరజకు తలప్రాణం తోకకొచ్చింది.

" యు ఆర్ లకీ !" శారద అభినందించింది..." ఇంక రోజూ పండగేనీకు."

నీరజ బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కాయి.

మరునాడు , ఆఫీసర్ని 'ఉరేసుకుని - చావని ' అని చెప్పి ఓ టెలిగ్రాం పారేశాడు. సెలవు ఇంకో మూడు రోజులు పొడిగిస్తూ. తల్లిదండ్రులు యిల్లు వాకిలి చూసుకోవాలని వెళ్ళిపోయారు సుబ్బారావును పెళ్ళి వాళ్ళింట్లో వదిలి.

అత్తారింట్లో మర్యాదలు బాగానే జరుగుతున్నాయి. మూడు రోజులు గడిచాయి. నీరజకు స్నానం చేయించారు..

సుబ్బారావు ఆనందంలో మునిగి పోయి ఉన్నాడు.

" సింపుల్‌గా చేయండి - నాకు ఆర్భాటాలు నచ్చవు . " నీరజను పిల్చి చెప్పాడు.

నీరజ నానమ్మకు అన్నీ చాదస్తాలే - ముహూర్తాలు అవీ చూసింది... "ఈరోజు బాగోలేదు కదుటే " అంది.

ఆ మాటే శారద కబురు తెచ్చింది- సుబ్బారావు చిందులేశాడు - శివతాండం చేశాడు- సరే ఏదో అయిపోయిందని పెడదామనుకున్నారు.

ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.

ఏవేవో ఊహించుకుంటూ ఇద్దరూ ఆలా షికారుకు పోయివచ్చారు.

ఇంటికి చేరే సరికి చావు వార్త చల్లగా తెల్సింది.

నానమ్మ బాల్చీ తన్నేసింది.

డాక్టరును పిల్చుకొచ్చే సరికే ఊపిరిపోయింది.

" ఎలా జరిగింది ?" నీరజ అడిగింది.

" శుభ్రంగా భోంచేసింది-గుండెల్లో కాస్తమంటగా ఉంది.. డాక్టరున్నాడేమో చూసి రారా అబ్బాయి అంది... ఈయన పోయి వచ్చేసరికే పైకి పోయింది." అత్తగారు చెబుతున్నారు కన్నీళ్ళతో.

" చాలా అదృష్టవంతురాలు - సుఖంగా చచ్చిపోయింది. "

" ఎంత గొప్ప చావు - చివరి నిమిషం దాకా ఏ బాధ లేకుండా పోయింది."

" తొంభై దాటినా - కాలు చెయ్యి - కన్ను బాగా ఉన్నాయి. "

" పాపం ! ఎప్పుడూ ఎవరినీ కష్టపెట్టలేదు - ఎవరికీ యిబ్బంది కలిగించలేదు." జనం చెప్పుకుంటున్నారు.

" ఎందుకు లేదు - బామ్మా ! ఇప్పుడే చావాలమ్మా ! ఆ చచ్చే దేదో నా శోభనం అయింతర్వాత చచ్చి ఉంటే - ఒకపని అయిపోయి ఉండేది. నువ్వు చచ్చి మమ్మల్ని కాస్త చంపావు ! " కొంచెం గట్టిగానే అన్నాడు - సుబ్బారావు కసిగా .

జనం విచిత్రంగా చూసి ముసి ముసి నవ్వులు నవ్వుకున్నారు.

" శోభనం పెళ్ళికొడుకు లాగున్నాడు."


" ఏం బాబు యింకా శోభనం కాలేదా ?"


" అయ్యో పెళ్ళయి యిన్ని దినాలైనా యింకా శోభనం కాలేదా - పాపం?" చేరిన ముత్తయిదువలు గుసగుసలాడుతున్నారు.

నీరజకు తలకొట్టేసినట్లయింది.

నీరజ అతన్ని లాక్కుని లోపలికి తీసుకుపోయింది.

" ఏంటి మాపరువు బజార్న పడేస్తున్నారు. ఇది ఎలాంటి సమయం? ఏంటా మాటలు- మా యింట్లో నానమ్మ అంటే అందరికీ ప్రాణం - " కోప్పడింది.


నువ్వు పరీక్ష బాగా రాసినా తెలుగులో మాట్లాడుతావు!
నే సరిగ్గా చదవనూ, రాయనూ! ఐనా ఇంగ్లీషులో
మాట్లాడుతాను
కదా!..
85/100
40/100
ఏవిఎమ్.


AVM
ఇంగ్లీష్
టీచర్
మమ్మీ రైస్...
మమ్మీ రైస్...!!
ఏవిఎమ్.

" నేనేమన్నానే ! ముసలావిడ చచ్చేది ఒక రోజు ఆలశ్యంగా చావచ్చు గదా అన్నా !"

" బాగుంది - చావు పుట్టుకలు మన చేతిలో ఉన్నాయా? "

"చావేమో గాని - పుట్టుకలు మన చేతిలోనే ఉన్నాయి - ఏదీ నువ్వా ఛాన్సు యిస్తే గదా ." దగ్గరకు లాక్కున్నాడు సుబ్బారావు.

నీరజ తోసేసింది ' దూరం - దూరం ' అంటూ - " మాకు మైల సోకింది."

" అరే ! అంత పెద్దావిడ పోతే పండగ చేసుకోవాలి. ఎవరన్నా ఏడుస్తారా? సుఖంగా చచ్చిపోయిందిగా యింకేం బాధ- నా బాధ అర్థం చేసుకోరు ". దగ్గరికి రాబోయాడు సుబ్బారావు.

నీరజ కాళి అవతార మెత్తింది - ఉగ్రంగా చూసింది - మొదటి సారి.

సుబ్బారావు గుండెలు దడదడలాడాయి.

" మీరు పైకి పోయి పడుకోండి...."

సుబ్బారావు మారు మాట్లాడకుండా పైకి పోయి మూడంకె వేసి పడుకున్నాడు.

మరునాడు కార్యక్రమాలు చకచక జరిగిపోయాయి. పెళ్ళి నుంచి వెళ్ళిన బంధువులంతా తిరిగివచ్చారు-ఆ సాయంత్రానికి శవదహనం పూర్తయింది. మరునాటి నుండి నిత్యకర్మ చేస్తారు.

నీరజ సుబ్బారావుకు వార్నింగు యిచ్చింది తన బంధువుల దగ్గర ఎలా నడుచుకోవాలని- ఎలా నడుచుకోగూడదని.

కాని ఎలా తెలిసిందో ఏమిటో - చాలా మంది వచ్చి సుబ్బారావు వంక జాలిగా చూడ సాగారు. ' పాపం , పాపం ' అని సానుభూతి చూపించారు.

సుబ్బారావుకు కూడ కళ్ళెంబడ నీళ్ళు వచ్చాయి. నాయినమ్మ చనిపోయిందానికి ఏడుస్తున్నాడని కొందరు అనుకున్నారు.

మూడో రోజు చెప్పాడు మామగారితో -

" మామగారు-రేపు నేను డ్యూటీలో చేరకపోతే మాబాసు హిట్లరు నన్ను డిస్మిస్ చేసినా చేస్తాడు-నాకేమో కాళ్ళు రావడం లేదు-మిమ్మల్ని యిలా వదిలి వెళ్ళాలంటే చాలా బాధగా ఉంది. దూరభారం-మాటిమాటికి రావడం కష్టం-నీరజను తీసుకుపోతాను - మళ్ళీ పంపిస్తాను" చెప్పాడు.

" అయ్యో! అయ్యో! అపచారం-సూతకంలో అమ్మాయిని ఎలా పంపిస్తాం? మంచిరోజు చూసి మేం కబురు చేస్తాం - అప్పుడొచ్చి తీసుకుపో బాబు ! " అత్తగారు చెప్పింది.

" చూడండి - ఈ ఆచారాలు - వ్యవహారాలు ఇక్ష్వాకుల కాలం నాటివి. ఆ రోజుల్లో అందరికీ - తీరిక ఓపిక ఉండేవి. ఈ కంప్యూటర్ యుగంలో యివన్నీ పెట్టుకుంటే కుదరదు. కాలాన్ని బట్టి మనం సర్దుకు పోవడం నేర్చుకోవాలి." సుబ్బారావు నచ్చచెప్పాడు.

" నాన్న ! నేను పోను - ఏవండీ ! ఈ మాటలకు ఇది సమయం కాదంటే మీకర్థం కాదా?" కోపంగా చెప్పింది నీరజ.

" ఒరే టింగరి వెధవా ! మైలలో అమ్మాయిని తెచ్చుకుంటే మనకు శుభం జరగదురా - ఎందుకురా తొందర పడతావు - ఇన్నేళ్ళు మేం పెళ్ళి చేసుకోరా అని వెంట బడితే ఏదో ఒక వంక పెట్టి యిన్నాళ్ళు ఆలశ్యం చేశావు. పదేళ్ళు ఆలశ్యం చేయగా లేంది - పది రోజుల్లో ఏం కొంపలు మునుగుతాయి." తండ్రి మందలించాడు.

" పుట్టే పిల్లలు వంకరగా పుడతారురా వెధవా !" తల్లి చెప్పింది.

" అబ్బా ! పిల్లల గురించి కాదమ్మా !" నసిగాడు.

" అసలు నువ్వు మనిషివట్రా! సమయం-సందర్భం లేదురా- వీరంతా ఎంత శోకంలో వున్నారు నీకు పెళ్ళాం-శోభనం కావాల్సి వచ్చాయిట్రా ! " తండ్రి విరుచుకు పడ్డాడు.

మామగారు - అత్తగారు సర్ది చెప్పారు.

ఆరాత్రి సుబ్బారావు నీరజను వదల లేక వదల లేక బయలు దేరాడు. బయలు దేరేముందు ఆమె వారిస్తున్నా వినకుండా ఓ ముద్దు యిచ్చాడు.

ఆఫీసులో జాయిన్ కాగానే మిత్రులు బెల్లం చుట్టూ ఈగల్లాగా చేరి ఫస్టునైటు విశేషాలు చెప్పమని వేధించారు.

" శోభనమా నా బొందా ! మెన్ససులు - మైలలు - నా మొహాన దేవుడు ఆరాత రాశాడో లేదో !" నిరుత్సాహ పడిపోయాడు.

ఈ వార్త దావానలంలా నూరుమంది వున్న ఆఫీసులో వ్యాపించింది. యూనియను వాళ్ళు వచ్చి సానుభూతి చూపించారు. తర్వాత మిత్రులు ఒక్కొక్కళ్ళు వచ్చి చెవి కొరికి పోయారు. ఆఖరికి లేడి స్టాఫు కూడ గుంపుగా వచ్చి జాలిపడిపోయారు.

సుబ్బారావు సిగ్గుతో చితికి పోయాడు. ఇదంతా ఆఫీసరుకు కన్నెర్ర అయింది.

" ఏమయ్యా ! మా కాలంలో మేము పెళ్ళిళ్ళు చేసుకోలేదా - శోభనాలు జరుపుకోలేదా- కాపురాలు చేయడం లేదా - ఇలా ఎప్పుడన్నా ఆఫీసు టైము వేస్టు చేశామా !" మండి పడ్డాడు ఛాంబరులోకి పిల్చి.

" సారీ సార్ - నా తప్పేం లేదు - మన వాళ్ళే - "

" వాళ్ళొస్తారయ్యా - నువ్వు చెప్పక్కరలేదా - నోట్లో వేలు పెట్టుకుని ఏడుస్తూ

ఉంటే రాక ఛస్తారా ! ఇంతకీ మళ్ళీ ఎప్పుడు పెట్టారయ్యా !" కుతూహలంగా అడిగాడు.

" ఏంటి సార్ పెట్టేది - "

" అదే నయ్యా !"

" అదంటే !"

" అరే అదేనయ్యా - "

" నాకర్థం కాలేదు - "

" శోభనమయ్యా - శోభనం - ఎప్పుట్టా ?" సిగ్గు పడ్డాడు ఆఫీసరు.

" నాకేం తెల్సు సార్-అసలే పసివాడ్ని-వాళ్ళ శోభనం వాళ్ళిష్టం !" విరక్తిగా చెప్పాడు.

" అలా డిజప్పాయింట్ అయితే ఎలాగయ్యా - మొగాడివి ఎలా ఉండాలి. అసలే శోభనం పెళ్ళికొడుకువి. మంచి హుషారులో ఉండాలి - ఇంక ఈ లోకంలోకి వచ్చి ఆఫీసు పని చూడు - ఫైళ్ళల్లో ఎక్కడన్నా మీ ఆవిడ పేరుగాని - శోభనం పేరుగాని - రాసేవు భద్రం

- పైనుంచి సస్పెన్షన్ ఆర్డర్లు వస్తాయి!" సుద్దులు - జాగ్రత్తలు చెప్పి పంపించాడు ఆఫీసరు.

సుబ్బారావు తలవంచుకుని వచ్చి సీట్లో కూర్చున్నాడు.

నాన్నమ్మ కర్మకు పిలుపు వచ్చింది సుబ్బారావుకు.

" కర్మ అయింతర్వాత నీరజను పంపుతారా? " అని అడిగాడు ఫోన్ చేసి.

" లేదు - ఆమె అస్థికల నిమజ్జనం కోసం అందరం కాశి - ప్రయాగ - గయ - వెళుతున్నాం - ఎలాగూ అంతదూరం వెళుతున్నాం కాబట్టి యింకా ముఖ్యమైన ప్రదేశాలు చూస్తాం - మీరు సెలవు పెట్టి రండి." అని సమాధానం వచ్చింది.

" ఓర్నాయనో ? నాయినమ్మ కాదు కాని నాపాలిట సైంధవుడు అయిపోయింది. అవన్నీ అంత అవసరమా ?" అడిగాడు.

" సెంటిమెంట్....మా యాత్రలో మీరు నాతోడుంటే బాగుంటుంది. " నీరజ చెప్పింది.

" ఏం ఫర్వాలేదు - మీ నాయినమ్మ ఆత్మతోడుంటుంది... అయినా వాళ్ళని పంపి నువ్వు వుండి యిటు రావచ్చుగా - " అడిగాడు దింపుడు కళ్ళెం ఆశతో .

" నాయినమ్మకు నేనంటే యిష్టం - నా పెళ్ళి చూడాలని కలలు కనేది - చూసింది, పోయింది." చెప్పింది.

" ఛ ఛ ! పెళ్ళి కాకుండా - శోభనం చూడాలని కలగంటే బాగుండేది !"



ఇంత అర్ధరాత్రి వచ్చావేం భిక్షానికి ?!
మీరెలాగూ..పోట్లాడుకుంటూ భోంచెయ్యరు! ఇప్పుడైతే ఫ్రెష్‌గా వుంటుందని!!
ఏవిఎమ్.




ఈ జన్మలో మీరు నామాట వినండి! వచ్చే జన్మలో నేను, మీమాట వింటాను!
ఏవిఎమ్.

విచారించాడు.

" నాకోసం రండి - ప్లీజ్ !" బ్రతిమాలింది.

" మా ఆఫీసరు తుగ్లక్ - పర్మనెంట్ లీవు యిస్తానంటాడు - అప్పుడు ఏం తినాలి మనం - అసలే ఉద్యోగాలు దొరకడం చాలా కష్టంగా ఉంది. " చెప్పాడు.

" ఊర్నించి రాగానే ఫోన్ చేస్తాను - వచ్చెయ్యండి - శోభనం చేసుకుందాం." సిగ్గుపడుతూ చెప్పింది.

ఆమాటకే ఉబ్బిపోయాడు. " అలాగే కానీ - ఏది ఎప్పుడు ఎలా జరగాలో అది అప్పుడు అలా జరిగి తీరుతుంది అని మా లీడరు అంటూ ఉంటాడు."

వాళ్ళ రాకకోసం నిరీక్షించాడు. నిరీక్షణలో రోజులు వారాలు గడిచిపోయాయి.

ఊరు చేరినట్లు చివరికి ఫోన్ వచ్చింది నెల తర్వాత .

ఎగిరి గంతేశాడు సుబ్బారావు ' యాహూ !' అంటూ,

ఆఫీసు స్టాఫంతా వచ్చారు ఆ అరుపుకు ఏమైందంటూ -

" ఏం లేదు - మా ఆవిడ వచ్చేసింది వాళ్ళ ఊరికి! " చెప్పాడు.

" ఓస్ అంతేగదా - శోభనం అనుకున్నాం ! " లేడీ స్టాఫ్ పెదాలు విరిచారు.

" వాళ్ళావిడ వస్తే ఇంక శోభనం ఎందుకు జరగదు-ఇవ్వాళో రేపో- ఇవ్వాళే ఊరికి పోతావా-వాడు లీవు ఎలా యివ్వడో నే చూసుకుంటా !" యూనియన్ లీడరు వీరావేశంతో అన్నాడు.

" ఊహూ ! వాళ్ళకి మంచి చెడ్డ అంటూ ఏవో ఉంటాయి - వట్టి ఛాదస్తపు మనుషులు!" నీరసంగా చెప్పాడు.

" అయినా ఈ కాలంలో ఏంటి ఈ చాదస్తాలు - పెళ్ళి కాకుండానే ఒకటవుతున్న రోజులు !" ఎవరో కామెంట్లు చేశారు.

ఆరాత్రి సుబ్బారావు శ్రీమతికి ఫోన్ చేశాడు. డైరెక్టుగా విషయంలోకి వచ్చాడు.

" ఎప్పుడే అది !"

" ఏది !"

" నా బొంద - అదే - "

" అదా - అదేదో యిప్పుడు కాదనుకుంటా - "

" మళ్ళీ బయటున్నావా? " కోపంగా అడిగాడు.

" అది కాదుట - అదేదో మాసం వచ్చిందట - అమ్మను పిలవమంటారా! అక్కను పిలవమంటారా చెబుతారు - " నీరజ అడిగింది.

" అక్కకే యివ్వు - కాస్త మన బాధ అర్థం చేసుకుంటుంది!" నీరసంగా చెప్పాడు.

" హలో సుబ్బారావు గారు !బాగున్నారా - నేను శారదను - మీ వదిన్ని వరసకు." సన్నాయి నొక్కులు నొక్కింది.

" ఏం బాగుంటామండి ... నా బతుకు బస్టాండు అయిపోయింది. అందరూ కామెంటు చేసే వాళ్ళే - " వాపోయాడు.

" ఇప్పుడేం జరిగింది - అప్సరస లాంటి భార్య దొరికింది గా - "

" ఆ ! అప్సరసే - కాని నాకే నీరసం - ఇంతకూ ఎప్పుడుట అది ?"

" అదా ! ఇప్పుడే కాదు - " చెప్పింది మృదువుగా శారద.

" ఏం మాయరోగం వచ్చింది? " కసిగా అన్నాడు.

" ముహూర్తాలు కుదరడం లేదు - ఏదో మాసం - ఆ ఆషాడమాసం రేపట్నించి వస్తుందిట - ఆ మాసం అయిపోవాలి !"

" ఓర్నాయనో - మాసమా - ముప్పయి రోజులు - అప్పటిదాకా ఎవరు బ్రతికుంటారో - ఎవరు పోతారో - " పూర్తిగా నీరసపడిపోయాడు.

" మీ కీ కలయిక మధురంగా ఉంటుంది. విరహంలో ఎంత సుఖం ఉందో తర్వాతర్వాత మీకు తెలియదు - " నీతులు చెప్పి నీరజకిచ్చింది - శారద.

" నీరజా! కాపురాని కొచ్చెయి-శోభనం సంగతి తర్వాత-నిన్ను చూసి చాలా యుగాలైంది..."

" కుదరదట - ఆ మాసం పోవాలిట !"

" పోనీ నేను వచ్చెయ్యనా టాక్సీ చేసుకుని - రేపు ఆ మాసం వచ్చేలోగా శోభనం చేస్తారేమో కనుక్కో !" ఆశగా అడిగాడు.

" లేదు - చెయ్యరు - నేను ట్రై చేశా -" సిగ్గుతో అంది.

ఇంతలో అత్తగారు లైనులోకి వచ్చారు.

" అల్లుడు గారు ఆషాడమాసంలో అమ్మాయి రాకూడదు - మీరు రాకూడదు - ఎంత ఒక నెలేగా - తట్టుకోండి... ఎలాగూ ఇన్ని సంవత్సరాలు బ్రహ్మచారిగా బ్రతికారు - మీకేం పెద్ద కష్టం కాదులేండి." చెప్పింది అత్తగారు.

పీకల దాకా కోపం వచ్చి ఫోన్ పెట్టేశాడు.

భారంగా రోజులు గడుస్తున్నాయి. ఫోన్లలో మాటలు తప్పించి ప్రత్యక్షంగా చూసుకో లేకపోతున్నారు... ఇంకో వారంలో ఆషాడమాసం ముగుస్తుందనగా ఆఫీసరు పిలిపించాడు. ' లీవు యివ్వనంటాడా గురుడు - యూనియన్‌తో చెప్పాలి ' అనుకుంటూ లోపలికెళ్ళాడు.

" కంగ్రాట్సు సుబ్బారావు నీకు ప్రమోషన్ ఛాన్సస్ వచ్చాయి. " ఆఫీసరు.

" నా మొహాన అంత అదృష్టం ఉందా సార్ - " నీరసంగా అన్నాడు.

" యస్ – యుడిజర్వ్యుయిట్ ! " ఆఫీసరు చెప్పాడు.

" ఏమో సార్ – న్యాయబద్ధంగా నాకు రావాల్సినవే రావడం లేదు – అలాంటిది గాంబ్లింగ్ లాంటి ప్రమోషన్ నాకెలా వస్తుంది?" సుబ్బారావు ఆరా తీశాడు.

" వస్తుందయ్యా ! వస్తుంది. మీ ఆవిడ వచ్చిన వేళా విశేషం చాలా బాగుంది... మీ పెళ్ళి ముహూర్తం దివ్యంగా ఉంది." చెప్పాడు ఆఫీసరు.

" ఏమో సార్ – పెళ్ళి కాగానే వాళ్ళ నాయనమ్మ పైకి పోయింది.. మరి శోభనం అయితే ఎవరు పోతారో – ఏం జరుగుతుందో ! " దిగులుగా అన్నాడు.

" అదేమోగాని నువ్వు యిప్పుడు ట్రైనింగుకు పోతున్నావు !" కాగితం అందించాడు.

" ఏంటి సార్ ఇది ... నాకేంటి ట్రైనింగు – ఆఫీసులో యింత మంది ఉంటే నాకెందుకు సార్ యిస్తున్నది..." కంగారు పడ్డాడు.

" నువ్వు ఆఫీసరుగా సెలెక్టు అయ్యావయ్యా – పూనాలో మూడు నెల్లు ట్రైనింగు – అదయింతర్వాత పోస్టింగు యిస్తారు " ఆనందంగా చెప్పాడు ఆఫీసరు.

కాని సుబ్బారావు సంతోషపడాల్సింది పోయి కళ్ళు తేలేసి టేబుల్‌మీదకు వాలిపోయాడు.

ఆఫీసరు కంగారుగా గ్లాసులో వున్న నీళ్ళు జల్లాడు.

సుబ్బారావు కళ్ళు తెరిచాడు " ఎలా వుంది " అడిగాడు.

" మీరు యమధర్మరాజా సార్!" అడిగాడు భయంగా .

" నేనయ్యా – మీ ఆఫీసర్ని !" ఇంకాసిని నీళ్లు జల్లాడు.

" నే బ్రతికే ఉన్నానా సార్ !"


" ఏమయ్యా ! శుభవార్త చెప్పినా తట్టుకోలేక పోతే ఎలా? దీనికోసం ఎంత మంది పోటీలు పడుతున్నారు – రాలేదని కుళ్ళుకు ఛస్తున్నారు." వాపోయాడు.


" సార్ ! నాదొక చిన్నమనవి సార్– ట్రైనింగుకు నాభార్యను తీసుకుపోవచ్చా సార్!" ఆశగా అడిగాడు.

" నో! నో! ఇది రెసిడెన్షియల్ ట్రైనింగు–నువ్వొక్కడివే పోవాలి... రోజుకు నీ మీద మనవాళ్ళు మూడువేలు ఖర్చు పెడతారు–హాస్టలు ఫైవ్‌స్టార్ హోటల్ లాగా ఉంటుంది. ఎంజాయ్ యువర్ సెల్ఫ్ !"

" ఎంజాయ్ మెంటా నా బొందా – నా నీరజ లేకుండా నేనక్కడికి పోయి ఒక్కడ్ని ఏం చేసేది సార్ – ఇంతకు ఎప్పుడు సార్ పోవల్సింది."

" రెండు రోజుల్లో బయలు దేరాలి– నాలుగు రోజుల్లో ప్రారంభవుతుంది – అర్జెంటుగా సర్దుకో !" చెప్పాడు ఆఫీసరు.


మూడో నెల
వచ్చింతర్వాత
పెళ్ళి చేసుకున్నావ్!
ఎలా!?
'ప్రీబోన్ డెలివరీ' అని
డాక్టరు తో
చెప్పిస్తాలే!
ఏవిఎమ్.


స్వామీ.. మీరు పొరబడ్డారు!
వీరికి వరాలిచ్చారు! వీరికి స్వతహాగా
తెల్లని జుట్టు! నిన్ననే
కూర్చున్నారు
తపస్సుకు!
ఏవిఎమ్.

మొహం వేలాడేసుకుని చెవులూపుకుంటూ వచ్చాడు.

వెంటనే నీరజకు సెల్ చేసి చెప్పేశాడు అంతా -

"నేను ట్రైనింగుకు వెళ్ళాలి - రేపు మీవూరు వచ్చి - శోభనం చేసుకుని ట్రైనింగు వెళ్ళమంటే ఆరకంగా ట్రైన్ బుక్ చేసుకుంటాను - లేకపోతే మళ్ళీ మనం కల్సుకునేది మూడు నెల్ల తర్వాత - " చెప్పాడు సుబ్బారావు.

అడిగి చెబుతానంది నీరజ.

" కుదరదు బాబు - ట్రైనింగు పోయిరా బాబు - ప్రశాంతంగానే చేసుకుందువు గాని శోభనం - తొందరేముంది?" అత్తగారు చెప్పారు.

" మీకు లేదు - మీకుండదు - మీరన్నీ అనుభవించారు కాబట్టి - కాని మేము పసివాళ్ళం - పెళ్ళయిన బ్రహ్మచారులం - మాకుండదా !" దబాయించాడు.

కొంత సేపు నిశ్శబ్దం - ఏవో గుసగుసలు - శారద లైనులోకి వచ్చింది.

" హలో ! మీరు మరీ అంత బాధపడకండి - మీరు రోజూ మాట్లాడుకుంటూనే ఉన్నారుగా - మా టైములో ఈ సౌకర్యం కూడా లేదు - మనసు ప్రధానం దేనికైనా - అదెప్పుడూ మీగుండెల్లోనే ఉంటుంది !" హితబోధ చేసింది.

" అలాగేనమ్మా ! నీరజను మీ దగ్గరే ఉంచుకోండి - పిల్లలు చక్కగా పుడతారు - పెరిగి పెద్దవుతారు - ముసలి తనంలో మమ్మల్ని చూస్తారు - ఈ జన్మకు పెళ్ళయిందన్న తృప్తి చాలు ! మీ యింట్లో ఎవరన్నా పోతే వచ్చి చూసి పోతూ ఉంటాను." చెప్పాడు సుబ్బారావు భారంగా నిట్టూరుస్తూ.

" అమ్మా ! మీ అల్లుడుకు మెంటల్ లేచినట్లుంది !" శారద చెప్పింది వాళ్ళమ్మతో.

" మెంటల్ లేవడమేంటి ఇప్పుడు కొత్తగా, అతనెప్పుడో మెంటల్ !" అత్తగారి మాటలు చిన్నగా వినిపిస్తున్నాయి - అట్నుంచి .

" ఈ జన్మలో ఇండియా బాగుపడదు." అని ఫోన్ పెట్టేశాడు కసిగా.

ఆ విధంగా మూడు నెలలు సదరు సుబ్బారావు అజ్ఞాతవాసం చేశాడు. దిగ్విజయంగా ట్రైనింగు పూర్తి చేసుకుని వచ్చేముందు అత్తగారి ఊరులో దిగాడు.

కాని ఎవరూ స్వాగత సత్కారాలు చేయలేదు. మంగళవాయిద్యాలు - మంగళ తోరణాలతో ఆహ్వానించలేదు.

నీరజ గుమ్మంలో కొచ్చి భయం భయంగా చూసింది.

" ఏంటి అలా చూస్తున్నారు - నేను సుబ్బారావును - స్టేషనుకు ఒక్కరన్నా రాలేదేంటి...." కసురుకున్నాడు.

" అయ్యో ! శారదక్కయ్యా , నాన్నగారు వచ్చారే !" ఆశ్చర్యపోయింది నీరజ.

అత్తగారు నిశితంగా చూస్తున్నది.

" నీ పేరేంటి బాబు అన్నావు? " అత్తగారు అడిగారు కళ్ళజోడు సరిచేసుకుంటూ.

" అత్తగారా ! నేను సుబ్బారావును - మీ అల్లుడ్ని - మీ నీరజ మెళ్ళో తాళికట్టిన అసలు సిసలు మొగుడ్ని." చెప్పాడు సుబ్బారావు.

" అప్పుడు పీలగా బక్కగా ఉండేవాడివి- ఇప్పుడేంటి దుక్కలా తయారైవచ్చావు- అసలు నువ్వు నువ్వేనా?" గుర్తుపట్టలేక అడిగింది. వెనకనించి మాటలు వినిపించాయి.

" రైలంతా వెతికాం - అల్లుడు ఎక్కడా కనపడలేదు !" అంటూ లోపలికి వచ్చారు మామగారు.

" నమస్కారం సార్ !"

" నమస్తే - ఎవరు కావాలి బాబు - " అడిగాడు పరధ్యానంగా - మామగారు.

" నేను మామగారు - మీ అల్లుడ్ని - శోభనం సుబ్బారావును. " చెప్పాడు సిగ్గుపడుతూ.

" ఓ అల్లుడా ! ఏంటి యింత చిక్కి పోయావు - అవును మీ యింటి పేరు శోభనం కాదనుకుంటాను? " అనుమానంగా అడిగాడు.

" మా వాళ్ళు నా యింటి పేరు మార్చేశారు మీదయవలన. "

కుశల ప్రశ్నలు - భోజనాలు అయింతర్వాత అసలు విషయం కదిపాడు.

" వారందాకా మంచి ముహూర్తాలు లేవుటోయ్ !" మామగారు చెప్పారు.

" నేను రెండు రోజుల్లో డ్యూటీలో జాయిన్ కావాలి. తర్వాత నాకు పోస్టింగ్స్ యిస్తారు - ఎక్కడికేస్తారో తెలీదు - మా ప్రమోషన్లు ఆల్ ఇండియావి " కంగారు పడుతూ చెప్పాడు.

" నిజమే శోభనం అంటే నూరేళ్ళ పంట - అలా తొందరపడితే ఎలా అల్లుడూ ?" అత్తగారు విసుక్కున్నారు.

" మరీ చిన్న పిల్లాడిలా వచ్చినప్పటినుండి ఒకటే పాట ఏంటి మరిది గారు?" శారద కూడ విసుక్కుంది.

" ఇంతకూ మీ ఆయన కనపడ్డం లేదేం ?" అడిగాడు కో బ్రదర్ అన్నా తనకు సపోర్టు వస్తాడన్న ఆశతో - శారద మొగుడి గురించి వాకబు చేశాడు.

" ఆయనా ! ఆయన ఇక్కడ ఉండటం లేదు లేండి. ఎక్కడికో ట్రాన్సఫరయిందని అక్కడుంటున్నాడు." చెప్పింది శారద.

" మరి మీరు వెళ్ళలేదూ ఆయనతోటి !" ఆశ్చర్యంగా అడిగాడు.

" మేమేం శోభనం పెళ్ళికొడుకులం - పెళ్ళి కూతుళ్ళం కాదుగా - మాకు

పిల్లా పీచు ఉన్నారు - వాళ్ళకు బడిదడి ఉంటుందిగా - అపల్లెటూళ్లో ఏమీ దొరకవు - మొగడు తప్ప ." చెప్పింది శారద - విరక్తిగా.

" మామగారు-మీరు శాస్త్రులు గార్ని పిలిపించి పెట్టుడు ముహూర్తమన్నా పెట్టించండి- ఆతరువాత అమ్మాయిని తీసుకుపోతాను." చెప్పాడు ఆవేశంగా.

" లాభం లేదండి ! ఓ వారం ఆగాలని చెప్పాడు." కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు మామగారు.

సుబ్బారావు మొహంలో రంగులు మారుతున్నాయి.

" అవన్నీ తరువాత - చాలాకాలం తర్వాత కల్సుకున్నారు - కాస్త సినిమాకు పోయి వస్తే మనసుకుదుట పడుతుంది." చెప్పింది అత్తగారు.

ఆ నరకంలో ఉండటం కంటే సిన్మా మంచిదనిపించి బయలుదేరాడు నీరజను తీస్కుని.

కో్బ్రదర్ స్కూటర్ తీసుకుని బయలుదేరాడు సినిమాకు. డ్రైవ్ చేస్తూ తన బాధలు ఏకరువు పెట్టాడు దారిలో.

" అయ్యో ! మాటల్లో దారి తప్పామండి - ఔట్‌స్కర్ట్సు కొచ్చేశాం - పొలాలు కనిపిస్తున్నాయి " చెప్పింది నీరజ కంగారుగా.

హఠాత్తుగా బండి యింక ముందుకు సాగనని మొరాయించింది. కిక్ కొట్టినా కదల్లేదు.

" నీరజా ! అలా పొలం గట్లమీద కూర్చుని మాట్లాడుకుందాంరా !" అంటూ ఆమెని రెక్క పట్టుకుని లాక్కుపోయాడు.

మసక మసక చీకట్లు కమ్ముతున్నాయి. పొలంలోపల జన సంచారం కనుచూపుమేరలో లేదు - దూరంగా రోడ్డు మీద లారీలు - బస్సులు పోతున్నాయి.


ఓ పెద్ద చెట్టుపక్కకి తీసుకువచ్చాడు, ఆమె సౌందర్యానికి వివశుడై పోయాడు. ఆమె వంటిమీద చెయ్యి వేశాడు.

ఆ స్పర్శ ఆమెకు కొత్తగా ఉంది. ఒళ్ళంతా వణుకు వచ్చింది... అతను ఆమెను అల్లుకుపోయాడు. వేడి సెగలు తగులుతున్నాయి చెంపలకు.

" ఏవండీ ! ఎవరన్నా చూస్తారండి - " భయపడింది నీరజ.

" ఎవరూ రారు - ఎన్ని నెలలు అయిందో నిన్ను చూసి - " ఆమె గుండెలమీద చెయ్యి వేసి అన్నాడు.

" ఏమండీ ! మనకి ముహూర్తాలు లేవు కదండీ - ఇంకా శోభనం కాలేదు." వారించింది నీరజ.


పెళ్ళికి, విడాకులకి, రెండు ముహూర్తాలూ
పెట్టించేయండి!!
ఏవిఎమ్..


వరునికి ఉదయం
కూరగాయల వ్యాపారం
సాయంత్రం పువ్వుల
వ్యాపారం.. నువ్వు సరేనంటే
పెళ్ళి చేస్తాం!
వున్నవాళ్ళా!
ఏవిఎమ్.

" మీ బ్రాహ్మడ్ని – మీ వాళ్ళను కట్టకట్టుకుని గంగలో దూకమను – నాకు సంబంధం లేదు – మీ ఛాదస్తాలతో నా జీవితాన్ని నాశనం చేశారు – మనం నష్టపోయింది ఎవరు కట్టిస్తారు ?" ఎక్కడో తడుముతూ అడిగాడు.

ఆమెకు ఏదో గుబులు లేచింది... మనసు తప్పు అని వారిస్తున్నది. శరీరం కావాలంటున్నది – బుద్ధి పీకుతున్నది. భయం భయంగా చుట్టుపక్కల చూస్తున్నది.

అతను ఆమెను సర్పంలా పెనవేసుకున్నాడు. ఎన్నో సంవత్సరాల నిరీక్షణ ఫలించిందన్న తృప్తితో ఆమెను పెనవేసుకున్నాడు – కోట్లు గుమ్మరించినా అందని స్వర్గం తను అందుకోబోతున్నాడన్న ఆనందంతో ఆమెను అల్లుకుపోయాడు.

" ప్లీజ్ ! ఇంటికి పోదాం – ఇలా పదిమంది కంటబడితే బాగుండదు !"

" వద్దు – మీ వాళ్ళ ఛాధస్తంతో చచ్చిపోతాం – "

" రాత్రికి నేను ఎలాగో మ్యానేజ్ చేస్తానుగా – ఇప్పుడు వెళ్ళి పోదాం – తప్పండి – శోభనం మధురంగా జరగాలి !" సిగ్గుతో అంది.

" వద్దా – నువ్వు ఒప్పుకోకపోతే రేప్ అన్నా చేస్తాను – జాగ్రత్త !" బెదిరించాడు – వయసువేడిలో వున్న సుబ్బారావు.

" ప్లీజ్ ! మీరు చదువుకున్నవాళ్ళు – చెప్పింది వినండి ! " అంటూ ఉంది. అతను ఆమెను చుంబిస్తున్నాడు.

ఆమె పెదవిని కొరికాడు గట్టిగా. కాలం స్థంబించిపోయింది. స్వర్గం అంచులు చేరారు.

కెవ్వున కేక వేసింది బాధతో

బిత్తరపోయాడు సుబ్బారావు.

రోడ్డు మీద పోతున్న వాళ్ళు ఆగిపోయారు ఆ కేకకు.

పొలంలో దూరంగా వున్న వాళ్ళు కట్టెలు పట్టుకుని పరుగెత్తు కొస్తున్నారు.

సుబ్బారావు కంగారు పడిపోయి సర్దుకున్నాడు.

నీరజ పరవశంలో అరమోడ్పు కళ్ళతో ఉంది. తియ్యని బాధ !

" ఏమయ్యా ! ఏం చేశావు – చూడ్డానికి పెద్దమనుషుల్లా ఉంటారు – చేసేవన్నీ తప్పుడు పన్లే – ఆమెని రేప్ చేశావా – పద పోలీసుస్టేషన్‌కు.."

" నాలుగు తగిలించండి !" ఎవరో కట్టె ఎత్తారు.

" ఇటువంటి వాళ్ళను ఊరికే వదలకూడదు – బుద్ధి చెప్పాలి – " పదిమంది ఆవేశపడి పోతున్నారు – ఆమె వంక సానుభూతి చూపిస్తున్నారు. కొందరు నాలుగు దెబ్బలు తగిలించారు.

" ఏమంటున్నారు మీరు - ఈమె నాభార్య ! మేము యిద్దరం భార్యాభర్తలం!" ముచ్చెమటలతో చెప్పాడు.

" చాల్లేవయ్యా ! భార్యభర్తలుట భార్యభర్తలు ! అయితే యిలా కక్కుర్తి పడతారా! ఖచ్చితంగా ఈమెను లేపుకొచ్చి ఉంటావు - లేదా నమ్మించి మోసం చేసి ఉంటావు !" మెడమీద చెయ్యివేశాడు ఒకడు.

" అరే ! నమ్మండయ్యా బాబు - నేనెవరికీ హాని చేయ్యలేదు." జీరగొంతుతో అన్నాడు.

" ప్రతి దొంగ అలానే అనేది - కాళ్ళు చేతులు కట్టేసి పోలీసులకు అప్పగిద్దాం - అయినా నీకు ఆ మాత్రం తెలివి లేదటమ్మా - ఎవరిని పడితే వారిని నమ్మి వచ్చెయ్యడమేనా?" నీరజకు బుద్ధి చెప్పసాగారు కొందరు.

ఇంతలో పెట్రోలింగు చేస్తున్న పోలీసువ్యాను అటుగా వచ్చి ఆగింది. పోలీసులు యిద్దరు వచ్చారు లాఠీలు వూపుకుంటూ.

" నడవండి స్టేషనుకు - " హూంకరించారు పోలీసులు.

నీరజకు జరుగుతున్నది లీలగా అర్థమయింది. ఆమె ఒళ్ళు ఆమె స్వాధీనంలో లేదు - రెండు చేతులెత్తి దండంపెట్టింది బలవంతాన.

" సారీ సార్ ! ఆయన తప్పేం లేదు - మేమిద్దరం భార్యాభర్తలం - మమ్మల్ని వదిలెయ్యండి - " ప్రార్థించింది తాళిబొట్టు బయటకు తీసి చూపుతూ.

" మరి యివేం బుద్ధులమ్మా ! పబ్లిగ్గా బయట శృంగారం - " అడిగాడు పోలీసు "న్యూసెన్సు కేసు పెడతాం-" అని బెదిరించాడు.

సుబ్బారావు జేబులోంచి తన ఐడెంటిటి కార్డు చూపించాడు. పర్సులోంచి ఓ పది పచ్చనోట్లు యిచ్చాడు. అందరికీ దండం పెట్టాడు, అందరూ వెళ్ళిపోయారు.

సుబ్బారావు చిన్నగా కేక వేశాడు.

" యాహూ ! నా శోభనం అయిపోతుంది." వెళుతున్న ప్రజలు ఆ కేకవిని వెనక్కి తిరిగిచూసి నవ్వుకుంటూ ముందుకు వెళ్ళిపోయారు.

" ఇంకెక్కడా అనకండి - జరిగిన అవమానం చాలు - మా వాళ్ళ దగ్గర అస్సలు అనకండి .." గోముగా అడిగింది.

" సుబ్బారావు మంచిబాలుడు-శోభనం కావలసిన పెళ్ళికొడుకు !" లెంపలు వేసుకున్నాడు.

" అయినా మీరిలా దొంగతనంగా తొందరపడకుండా ఉండాల్సింది " జలదరిస్తున్న వళ్ళుతో అంది నీరజ.

" నేను బుద్ధిమంతుడిని కాబట్టి యిన్నాళ్ళు ఆగాను. ఇంకోళ్ళయితే నిన్ను లేపుకు పోయేవాళ్ళు – " చెప్పాడు స్కూటర్ స్టార్ట్ చేస్తూ.

" ఇప్పుడు మావాళ్ళకు నేనేం చెప్పాలి !" భయంగా అడిగింది.

" చంపేస్తా – నోర్మూసుకుని కూర్చో – ఏం ఎత్తకు – వాళ్ళు రాత్రికి శోభనం పెడితే పెడతారు లేకపోతే లేదు – రాత్రి పూట అందరూ నిద్రపోయింతర్వాత లేచి బయటకురా – నీకోసం వెయిట్ చేస్తూ ఉంటాను – " సుబ్బారావు చెప్పాడు.

" శోభనం వాళ్ళు చేయించాలి కదండి – తప్పు కదండి."

" నీ మొహం – శోభనం వాళ్ళు చేయించేదేంటి – మనం మేజర్లం – మనమే చేసుకుంటాం – దొంగతనంగానైనా సరే – కాకపోతే చిన్న రిక్వెస్టు !" అడిగాడు.

" ఏంటండి అది !" అమాయకంగా అడిగింది.

" దయచేసి ఇందాకటిలా కెవ్వున కేక వెయ్యకు – అందరూ వచ్చి నా ఒళ్ళు హూనం చేస్తారు – " చెప్పాడు సుబ్బారావు భయపడుతూ.

" ప్రయత్నిస్తాను – నాకేం జరిగిందో నాకే తెలీదు !" సిగ్గుతో అంది నీరజ.

స్కూటర్ ఎక్కి అతని నడుంచుట్టూ చెయ్యివేసి తల అతని భుజం మీద వాల్చింది...

సుబ్బారావు దూసుకుపోయాడు గాలిలో.

ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి మైలు రాయికి స్కూటరును గుద్దాడు. ఎగిరి దూరంగా పడ్డారు. అంతే ! కళ్ళు తెరిచేసరికి హాస్పిటల్లో వున్నారు.

'శోభనం' అని కలవరించాడట సుబ్బారావు – నర్సులు తమలోతాము నవ్వు కుంటున్నారు.


" అల్లుడుగారు మీరు – నీరజ కోలుకోవడానికి ఓ మూడు నెలలు పడుతుంది – ఆ తర్వాత మూఢం పోవాలి – కొంచెం ఆర్నెల్లు ఆగాలి." అత్తగారు చెప్పింది సుబ్బారావుకు.


ఆ మాటలతో సుబ్బారావు మళ్ళీ స్పృహ తప్పాడు.

– నవ్య దీపావళి ప్రత్యేక సంచిక 2008


నీ దగ్గర పిస్టల్ వున్నంత మాత్రాన!
నన్ను కాల్చే హక్కు నీకు లేదు!
ఏవిఎమ్.


పేరయ్యగారేనా!? ధనవంతుడు, గుణవంతుడు,
అయిన వరుడిని చూడండి సార్!
వీడికి విడాకులు ఇచ్చేస్తా!!
ఏవిఎమ్.




నువ్వేదో బాగా డబ్బు దాచావనుకున్నా!